

ఎండీఎం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నిర్మల్ రూరల్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి) : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి భూక్యా రమేష్ అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో రిలే నిరాహార దీక్ష చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మనీషా, లక్ష్మీ, రజిత, సాయవ్వ, ప్రమీల అన్ని మండలాల అధ్యక్ష, క్యాదర్శులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న అధికారులు

మహిళలు అక్షరాస్యతపై దృష్టి పెట్టాలి

కుంటాల, అక్టోబరు31 (ఆంధ్రజ్యోతి): మహిళా సంఘాల సభ్యులు అక్షరాస్యతపై దృష్టి సారించాలని వయోజన విద్యాధికారి తిరుపతిరావు అన్నారు. అమ్మకు అక్షర మాల-ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కుంటాల మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులకు అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గల మహిళా సంఘాల సభ్యులందరూ 2026 మార్చి 31 నాటికి అక్షరాస్యులై ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. నిరక్షరాస్యులైన మహిళా సంఘాల సభ్యులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సెక్టోరల్ ఆఫీసర్ ప్రవీణ్, ఏపీఎం లక్ష్మణ్, సీఏలు పెంటన్న, ముత్యం, యూసుప్, అకౌంటెంట్ శివప్రసాద్ ఉన్నారు.


జిల్లాకేంద్రంలో 2కే రన్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎస్పీ



ఖానాపూర్‌లో 2కే రన్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేస్తున్న ఎస్పీ జానకీ షర్మిల, ఎమ్మెల్యే బొజ్జు పటేల్



ర్యాలీని ప్రారంభిస్తున్న కడెం ఎస్సై

దేశ సమైక్యతకు ప్రతీ భారతీయుడు కట్టుబడాలి

దేశ సమైక్యతకు ప్రతీ భారతీయుడు కట్టుబడి ఉండాలని ఎస్పీ జానకీ షర్మిల అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించారు. జిల్లా కేంద్రంలో 2కే రన్‌ను ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో నిర్వహించిన 2కే రన్‌లో ఎస్సైలు, సీఐలు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

● ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్



లక్ష్మణచాందలో..


యువకులతో కలిసి 2కే పరుగులో పాల్గొన్న రూరల్ ఎస్సై లింబాద్రి



పెంబిలో పోలీస్ ఆధ్వర్యంలో 2కే రన్


హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ నుంచి పబ్లిక్ గార్డెన్ ఎక్స్ రోడ్డు వరకు నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ (ఏక్తా ర్యాలీ)లో జాతీయ, రాష్ట్ర నాయకులతో పాల్గొన్న బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



ఖానాపూర్‌లో 2కే రన్‌లో పాల్గొన్న పోలీసులు, యువకులు

తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనాలి

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజగంగన్న
- ఖానాపూర్ మార్కెట్ యార్డ్‌లో తడిసిన ధాన్యం పరిశీలన
- బేషరతుగా ధాన్యం కొనాలని నిరసన


తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న నాయకులు

ఖానాపూర్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి రాజగంగన్న డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో తడిసిన ధాన్యాన్ని శుక్రవారం ఆ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా రాజగంగన్న సహా మాజీ జడ్పీటీసీ రాథోడ్ రాము నాయక్, మాజీ ఎంపీపీ అబ్దుల్ మోహిద్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గౌరీకర్ రాజు మాట్లాడారు. ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం చేయడంతోనే ప్రస్తుతం ధాన్యం తడిసిపోయే పరిస్థితి వచ్చిందని అన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం ఎటువంటి కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలన్నారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పంట కల్లాల్లో ధాన్యం మొలకెత్తే పరిస్థితి వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. త్వరగా వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించేలా అధికారులు, నాయకులు చర్యలు చేపట్టాలని రైతులు కోరారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గుగ్లావత్ వాల్‌సింగ్, డీఆర్బీఎస్ మాజీ డైరెక్టర్ కొక్కుల ప్రదీప్, జిల్లా నాయకులు కే. గోపాల్, కారింగుల సుమన్, నల్ల నరేందర్ రెడ్డి, కొక్కుల శేఖర్, తదితరులున్నారు.

నేటి నుంచి టోకెన్ల పంపిణీ

కుభీర్, అక్టోబరు31 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో శనివారం నుంచి సోయా రైతులకు టోకెన్లను పంపిణీ చేస్తున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ మార్క్‌ఫెడ్ స్టేట్ డైరెక్టర్ గంగాచరణ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తమ నాణ్యమైన దిగుబడులను టోకెన్ల ప్రకారం ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలని ఈ సందర్భంగా కోరారు.

తెలంగాణ సామాజిక రచయితల సంఘం జిల్లా కన్వీనర్‌గా భూమయ్య

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబరు31 (ఆంధ్రజ్యోతి): జిల్లాకు చెందిన జర్నలిస్టు, వ్యాసకర్త, రచయిత వెంకగారి భూమయ్యను తెలంగాణ సామాజిక రచయితల సంఘం జిల్లా కన్వీనర్‌గా నియమించినట్లు తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీష్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.ప్రేమ్‌లాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో వారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. సామాజిక అంశాల మీద రచయితలు రచనలు చేయాలని సూచించారు. తనను జిల్లా కన్వీనర్‌గా నియామకం చేసిన సతీష్‌రెడ్డి, ప్రేమ్‌లాల్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

7 నుంచి పోచమ్మ విగ్రహ పునఃప్రతిష్ఠాపన ఉత్సవాలు

నిర్మల్‌రూరల్, అక్టోబరు31 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రసిద్ధిగాంచిన అడెల్లి మహాపోచమ్మ అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్ఠ మహోత్సవా నిర్వహించానున్నారు. ఉత్సవాలకు హాజరుకావాలని డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు శుక్రవారం డీసీసీ క్యాంపు కార్యాలయంలో ఆలయకమిటీ సభ్యులు, మండల కాంగ్రెస్ నాయకులు ఆహ్వానపత్రిక అందజేశారు. నవంబరు 3 నుంచి 7 వరకు వరకు వేద పండితుల ఆధ్వర్యంలో అడెల్లి మహా పోచమ్మ పునఃప్రతిష్ఠ జరుగుతుందని తెలిపారు.


శ్రీహరి రావుకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న దృశ్యం

మాజీ ప్రధాని ఇందిరా గాంధీకి ఘన నివాళి

నిర్మల్‌రూరల్, అక్టోబరు31 (ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లాకేంద్రంలోని డీసీసీ క్యాంపు కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీహరిరావు మాట్లాడుతూ ఇందిరా గాంధీ భారత రాజకీయ చరిత్రలో ఒక అజరామరమైన నాయకురాలని అన్నారు. దేశం కోసం త్యాగం చేసిన ధైర్యవంతురాలని కొనియాడారు. దేశ సార్వభౌమత్వం కాపాడటం కోసం పేదల అభ్యున్నతికి ఎంతో పాటు పడ్డారని అన్నారు. గరీబ్ హటావో పథకాలతో ప్రజలమనస్సుల్లో శాశ్వత స్థానం సంపాదించారు. ఆమె ఆలోచనలు, నాయకత్వం ఈ తరం యువతకు స్ఫూర్తి కావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సేవాదళం, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

భైంసా: దేశ ప్రగతికి, సర్వతోముఖాభివృద్ధికి మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అనిర్వచనీయమైన సేవలు అందించాలని భైంసా ఏఎంసీ వైస్ చైర్మెన్ ఫారుఖ్ అహ్మద్, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ప్రతినిధి రమేష్ మహాశెట్టివార్ పేర్కొన్నారు. భైంసాలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్‌శ్రేణులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దేశతొలి మహిళా ప్రధానిగా ఇందిరా గాంధీ దేశ అభివృద్ధి అప్రతిహతంగా సేవలందించారని పేర్కొన్నారు. ప్రధానిగా ఆమె తీసుకున్న నిర్ణయాలు దేశానికి నూతన దిశను చూపాయని వెల్లడించారు. పేదల కోసం అమలు చేసిన గరీబీ హటావ్ పథకం దేశచరిత్రలో మైలురాయిగా నిలిచిందని వివరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు ఇందిరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.


నివాళులర్పిస్తున్న డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు


భైంసాలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

కడెం వాగుపై బ్రిడ్జి నిర్మించాలి

- గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పించాలి
- శెట్‌పల్లి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర
- ఎంపీడీవో, ఎంఆర్‌వోకు వినతి



ర్యాలీ నిర్వహిస్తున్న ఆదివాసి నాయకులు

పెంబి, అక్టోబరు31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శెట్‌పల్లి, యాపల్‌గూడ మధ్యలో ఉన్న కడెంవాగుపై వంతెన నిర్మించాలని శుక్రవారం శెట్‌పల్లి నుంచి పెంబి తహసీల్దార్ కార్యాలయం వరకు ఆయా గిరిజన గ్రామస్థులు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ లక్ష్మణ్, ఎంపీడీవో రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కడెంవాగుపై వాగుపై వంతెన లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని, దాదాపు 12 గిరిజన గ్రామాలు యాపల్‌గూడ, దొందారి, వస్‌పల్లి, చాకిరేవు, సత్తుగూడ, రాంనగర్, నాయికపు గూడ, చాకిరేవు, కొత్తగూడెం, తదితర గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వర్షాకాలంలో దాదాపు రెండు నెలలు జ్వరాలు వచ్చినా, నిత్యావసర సరుకులు తెచ్చుకునే మార్గం లేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికైనా కడెం వాగుపై వంతెన నిర్మించాలని, గిరిజన గ్రామాల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఏజీఎస్ జిల్లా కార్యదర్శి తొడసం శంభు, ఆదివాసి నాయకులు కే. విజయ్, తొడసం భీమ్ రావు, భైరి సోమేష్, కే. సంతోష్, సత్యం, ధర్మరాజు, పి. రఘునాథ్, ఏ. నాగోరావు, తొడసం కేశవ్‌రావు, తదితరులు ఉన్నారు.

ఇందిరా మహిళా మైనార్టీ యువజన పథకాన్ని
పకడ్బందీగా అమలు చేయాలి

» అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



నిర్మల్‌చైన్‌గేట్, అక్టోబరు31 (ఆంధ్రజ్యోతి): ఇందిరా మహిళా మైనారిటీ యోజన పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఇందిరా మహిళా మైనార్టీ యోజన పథకానికి సంబంధించి అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరా మహిళా మైనారిటీ యోజన పథకానికి సంబంధించి జిల్లావ్యాప్తంగా వచ్చిన ప్రతీ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలి ంచి, అర్హులైన లబ్ధిదారులను ఈ పథకం కింద ఎంపికచేయాలని సూచిం చారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని తెలిపారు. ఇందిరా మహిళా మైనారిటీ యోజన పథకం అమలు ద్వారా మైనారిటీ వర్గాల మ హిళలకు ఆర్థికసహాయాన్ని అందించి, మహిళల అభివృద్ధికి దోహదపడు తుందని తెలిపారు. అలాగే పెంబి మండలంలో ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్ర మాన్ని సమర్థవంతంగా అమలుచేయాలని అధికారులను ఆదేశించారు. ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమం కింద ప్రస్తుతం జరుగుతున్న కార్యక్రమాల గురించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి మోహన్‌సింగ్, సిబ్బంది ఉన్నారు.

నేడు వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభం

లోకేశ్వరం, అక్టోబరు31 (ఆంధ్రజ్యోతి): లోకేశ్వరం మండలంలోని పలు గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నారు. ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పర్యటనలో భాగంగా శనివారం ఉదయం 9గంటల నుంచి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్), ఐకేపీ (డీఆర్‌డీఏ) ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో పాల్గొననున్నారు. ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, రైతులందరూ సకాలంలో హాజరు కావాలని లోకేశ్వరం మండలం బీజేపీ అధ్యక్షులు సాయన్న తెలిపారు.



ఆంగ్ల భాష తరగతులకు హాజరైన విద్యార్థులు

ముగిసిన ఆంగ్ల భాషా తరగతులు

బాసర, అక్టోబరు31 (ఆంధ్రజ్యోతి): ఆర్జీయూకేటీలో భాషా నైపుణ్యాల అభివృద్ధి కోసం 2రోజుల పాటు నిర్వహించిన ఆంగ్ల భాషా తరగతులు శుక్రవారం ముగిశాయి. విద్యార్థుల్లో కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఉపకులపతి ప్రొఫెసర్ గోవర్ధన్, ఓఎస్డీ ప్రొఫెసర్ మురళీదర్శన్ అసోసియేట్ డీన్ డా.విఠల్ కార్యక్రమంలో పాల్గొని, ఆంగ్ల విభాగం కృషిని ప్రశంసించారు. ప్రొఫెసర్ కెన్నడీ బాబు భాషా సామర్థ్య అభివృద్ధికి ఆచరణాత్మక అభ్యాసం ప్రాధాన్యాన్ని వివరించారు. కార్యక్రమాన్ని ఆంగ్ల విభాగాధిపతి ఏ. విజయ్‌కుమార్ మార్గదర్శకత్వంలో అధ్యాపకులు కృష్ణ ప్రసాద్, శంకర్, విజయ్, లకుమా, వసంతబాబు, సహకారంతో నిర్వహించారు. పీయూసీ రెండో సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

సోయా టోకెన్ల జారీలో పారదర్శకత పాటించాలి

» ఎమ్మెల్యే పవార్ రామారావ్ పాటిల్

బైంసా, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): సోయా కొనుగోళ్లకు సంబంధించి టోకెన్ల జారీ ప్రక్రియలో పీఏసీఎస్ నిర్వహణాధికారులు, సిబ్బంది పారదర్శకతను పాటించాలని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావ్ పాటిల్ పేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల వాసులు తమ గ్రామాల్లో సోయా కొనుగోలు కేంద్రాల ఏర్పాటుచేయాలంటూ ఎమ్మెల్యే పాటిల్‌కు వినతిపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాటిల్ మాట్లాడుతూ శనివారం నుంచి సోయా కొనుగోలుకు సంబంధించి రైతులకు పీఏసీఎస్‌ల వారీగా టోకెన్ల జారీ ప్రక్రియ కానుందని వెల్లడించారు. సంబంధిత విషయంలో పీఏసీఎస్ నిర్వహణాధికారులు నియమ,నిబంధనలకు అనుగుణంగా టోకెన్లను జారీచేయాలని పేర్కొన్నారు. లోపాలకు తావులేకుండా జారీ ప్రక్రియ కొనసాగాలన్నారు. ఇక కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని రకాల వసతులు, సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. కుంటాలలోని బీజేపీ ప్రతినిధి రమణరావ్ నేతృత్వంలో లింబా (కె) గ్రామస్థులు తమ గ్రామంలో సోయా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే రామారావ్ పాటిల్‌కు వినతిపత్రాన్ని అందచేశారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదించి కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని వెల్లడించారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందచేస్తున్న రైతులు



మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

మూడు పనుల్లో మార్పులు చేపట్టాలి

బైంసా పట్టణ పరిధిలో నగరాభివృద్ధి పథకంలో భాగంగా రూ.15 కోట్లతో చేపట్టే 14పనులలో మూడు పనుల్లో మార్పులు చేపట్టాలని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావ్‌పాటిల్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో సంబంధిత విషయంలో మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్, డీఈ జాదవ్ సంతోష్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. పట్టణ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో నగరాభివృద్ధి పథకం ద్వారా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం మంజూరైన 14 పనులలో నుంచి రూ.3.5 కోట్లతో చేపట్టే మూడు పనులను మార్చి వేయాలన్నారు. వాటి స్థానాల్లో ఇతర ప్రాంతాల్లో పనులు చేపట్టేందుకు గాను కొత్తగా ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించాలని వెల్లడించారు.

యూరియాపై అవగాహన

సోన్, అక్టోబరు31 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోగల రైతు వేదికలో యాసంగిలో యూరియా వాడకంపై జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్ అవగాహన కల్పించారు. మొక్కజొన్న పంట ఎక్కువగా సాగయ్యే అవకాశం ఉన్నందున యూరియా అధిక వినియోగంతో కలిగే నష్టాలను వివరించారు. నానో యూరియా, జీవన ఎరువుల వాడకం పెంచి, యూరియా వాడకాన్ని తగ్గించాలన్నారు. కార్యక్రమంలో ఏవోవినోద్, ఏఈవో ఉమా, డీలర్లు ఉన్నారు.

రోడ్డును తొలగించాలని ఆర్డీవోకు వినతి

నిర్మల్‌రూరల్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): సోన్ మండలంలోని పాక్‌పట్ల గ్రామంలో పట్టా భూమిలో వేసిన మట్టి రోడ్డును తొలగించాలని ఆర్డీవోకు వినతిపత్రం ఇచ్చినట్లు అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటస్వామి తెలిపారు. దళితుల భూమిని ఆక్రమించిన వీడీసీ సభ్యులపై చర్యలు తీసుకోవాలని, ఆక్రమించిన దళితుల భూమిని వెంటనే అప్పగించాలన్నారు. కార్యక్రమంలో ముత్యం, చిన్న గంగన్న, నడిపి నర్సయ్య, జిల్లా నాయకులు రంజిత్, లక్ష్మణ్, రవీందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిర్మల్ రూరల్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి) : మంజులాపూర్ ఏరియాలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నామని, ఇందుకు ఎల్ఐసీ ఆఫీస్, ఎస్సీ కాలనీ, మీ సేవ, ఏడీసీసీ బ్యాంక్ ఏరియాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారులు తెలిపారు.

ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

» కేంద్ర గిరిజన మంత్రిత్వ వ్యవహారాల శాఖ కార్యదర్శి విభూ నాయర్

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబరు31 (ఆంధ్రజ్యోతి) : ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని విజయవంతంగా చేయాలని కేంద్ర గిరిజన మంత్రిత్వవ్యవహారాలశాఖ కార్యదర్శి విభూ నాయర్ అన్నారు. శుక్రవారం కేంద్ర గిరిజన మంత్రిత్వ వ్యవహారాల శాఖ కార్యదర్శి విభూ నాయర్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో ఎంపికైన పలు బ్లాకుల కలెక్టర్లు, అధికారుల తో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా అధికారులతో ఆయన మాట్లాడుతూ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని పకడ్బందీగా కొనసాగించాలన్నారు. వెనుకబడిన ప్రాంతాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, లక్ష్యానికి అనుగుణంగా అధికారులు చొరవ తీసుకోవాలని చెప్పారు. పలు సూచికలలో వందశాతం పురోగతి సాధించారని పేర్కొన్నారు. ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాలను ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని అన్నారు. అధికారులకు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశం చేయాలని వివరించారు. విద్య, వైద్యం, పోషక లోపాల నిర్మూలన, వ్యవసాయం, మౌలిక సదుపాయాల కల్పన అంశాల్లో మెరుగైన ప్రగతిని సాధించాలని తెలిపారు. వీసీలో జిల్లా గిరిజనాభివృద్ధి శాఖ అధికారి అంబాజీ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



వీసీలో పాల్గొని మాట్లాడుతున్న కలెక్టర్

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి: డీఎల్‌పీవో



సమావేశంలో మాట్లాడుతున్న డీఎల్‌పీవో లక్ష్మణ్

ముథోల్, అక్టోబరు31 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్నులను నిర్ణీత సమయంలో వసూలు చేసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని డీఎల్‌పీవో లక్ష్మణ్ సూచించారు. ముథోల్ మండల అభివృద్ధి కార్యాలయంలో గల సమావేశ మందిరంలో శుక్రవారం ముథోల్, బాసర మండలాల్లోని పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పన్ను వసూలు చర్యలను వేగవంతం చేయాలని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సమావేశంలో ముథోల్,బాసర, ఎంపీవోలు శివకుమార్, గంగాసింగ్, ఈవోలు ప్రసాద్‌గౌడ్, అన్వర్, కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఎంపీడీవో

ముథోల్, అక్టోబరు31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చించాల, తరోడా తదితర గ్రామాల్లో శుక్రవారం ఎంపీడీవో లవకుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్లను కట్టుకున్న లబ్ధిదారులు ఏమైనా సమస్యలు ఉంటే కార్యదర్శులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఇందిరమ్మ లబ్ధిదారులు ఇళ్లనిర్మాణాలను ఆపకుండా కట్టుకోవాలని, బిల్లులు విడుతల వారీగా వస్తాయన్నారు.

బస్సు డిపోలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

బైంసా, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బస్సు డిపోలో శుక్రవారం విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ హరి ప్రసాద్ విధులతో సంబంధమైన చట్టాలు, నియమావళిపై అవగాహన కల్పించారు. వృత్తిపరమైన బాధ్యతలు, నిబద్ధత వ్యవహారం తదితర వాటిని వివరించారు. అనంతరం డిపో సూపర్‌వైజర్ నర్వాడే వెంకట్‌రావ్ డిపో అధికారులు, సిబ్బందితో సంస్థ యాజమాన్యం జారీ చేసిన పత్రం ఆధారంగా ప్రతిజ్ఞ చేయించారు. డిపో మేనేజర్ హరి ప్రసాద్, సెక్యూరిటీ అధికారి భగవంత్‌రావ్‌లో ఆధ్వర్యంలో నిర్వహించిన వారోత్సవ కార్యక్రమంలో డిపో పరిధిలోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ మంత్రికి బీఆర్‌ఎస్ నాయకుల పరామర్శ

బైంసా,అక్టోబరు31 (ఆంధ్రజ్యోతి): పితృవియోగం పొందిన రాష్ట్ర మాజీ మంత్రి హరీశ్‌రావును శుక్రవారం ముథోల్ బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం పరామర్శించింది. ఆదిలాబాద్ ఉమ్మడి మాజీ జడ్పీచైర్మన్ లోలం శ్యామ్ సుందర్, ముథోల్ బీఆర్ఎస్ సమన్వయ కమిటీ ప్రతినిధి డా.కిరణ్ కోమ్రేవార్ నేతృత్వంలోని పార్టీ ప్రతినిధుల బృందం మాజీ మంత్రి హరీష్‌రావ్‌ను హైదరాబాద్‌లోని స్వగృహంలో కలిసి పరామర్శించారు. ఆయన తండ్రి తన్నీరు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రభుత్వ ఉద్యోగుల ఉదారత

నర్సాపూర్(జి), అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): పప్పు పాత్రలో పడి తీవ్ర గాయాల పాలైన చిన్నారిని ఆదుకునేందుకు తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో పుష్పలత, సిబ్బంది ముందుకొచ్చారు. అందరూ కలిసి రూ.28,050 చెక్కును గురువారం కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వీణకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీవో తిరుపతి రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ వాహిద్‌ఉద్దీన్ పాల్గొన్నారు.

కండక్టర్‌గా పోశెట్టి సేవలు మరువలేనివి: డీఎం

నిర్మల్‌రూరల్, అక్టోబరు31 (ఆంధ్రజ్యోతి): నిర్మల్ ఆర్టీసీ డిపోలో గత 38 ఏళ్లుగా ఆర్టీసీలోని వివిధ విభాగాల్లో ఏడీసీగా పనిచేసి పదవీవిరమణ పొందుతున్న కండక్టర్ వీరమల్ల పోశెట్టి సేవలు మరులేనివని నిర్మల్ ఆర్టీసీ డిపో మేనేజర్ పండరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 38 ఏళ్ల పాటు ఆర్టీసీకి సేవలందించారని, దీంతోపాటు ఆర్టీసీ కార్యదర్శిగా ఎన్నో ఏళ్లుగా ఉండి కార్మికులకు, అటు ఉద్యోగులను సమన్వయం చేసుకుని ముందుకు సాగేవారని పోశెట్టిని కార్మికులు ఆదర్శంగా తీసుకుని సంస్థకు సేవలందించాలన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ సంఘ నాయకులు గంగాధర్, రాష్ట్ర కార్యదర్శి ఏఆర్ రెడ్డి, గంగాధర్, దేవేందర్, నాయకుడివాడ మిత్రమండలి సభ్యులు, యూత్ సభ్యులు, ఆర్టీసీ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

లోకేశ్వరం, అక్టోబరు31 (ఆంధ్రజ్యోతి): లోకేశ్వరం మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేసిన చంద్రప్రకాష్ గౌడ్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయన పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు మాట్లాడారు. పాఠశాలలో చంద్రప్రకాష్ గౌడ్ అందించిన సేవలను కొనియాడారు. ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని, ఉద్యోగ నిర్వహణలో ఆయన చేసిన సేవలు పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తాయన్నారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగాల కంటే ఉపాధ్యాయ వృత్తి చాలా కష్టతరంతో కూడుకున్నదని చెప్పారు. చిన్నారుల నృత్య ప్రదర్శన ఎంతో ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ నర్సారెడ్డి, బైంసా ఎంఈవో సుభాష్, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి నరేంద్రబాబు, రమణారావు, లోకేశ్వరం మండల పీఆర్టీయూ అధ్యక్షుడు ప్రధానకార్యదర్శి కే. రాజేందర్, తదితరులున్నారు.

పోలీసు అమరుల
త్యాగం మరువలేనిది

» జిల్లాలో ఖానాపూర్ ప్రాంతంలో పోలీసుల ప్రాణ త్యాగాలు
» నాటి అల్లంపెల్లి, సింగాపూర్ ఘటనల్లో ప్రాణాలర్పించిన వీరులకు వందనం
» జిల్లా ఎస్పీ జానకీ షర్మిల, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



కొవ్వొత్తుల ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్పీ జానకీషర్మిల, ఎమ్మెల్యే బొజ్జుపటేల్

ఖానాపూర్, అక్టోబరు31 (ఆంధ్రజ్యోతి): పోలీసు అమరవీరుల త్యాగం మరువలేనిదని ఎస్పీ జానకీ షర్మిల, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్‌లు అన్నారు. శుక్రవారం రాత్రి ఖానాపూర్ పట్టణంలో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల ముగింపు వారోత్సవాల కార్యక్రమానికి ఎస్పీ జానకీ షర్మిల, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ హాజరయ్యారు. స్థానిక ఎన్టీఆర్ చౌక్ నుంచి పోలీస్‌స్టేషన్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలోని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఖానాపూర్ ప్రాంతంలో పోలీసులు ప్రాణత్యాగాలు చేశారని గుర్తుచేశారు. నాటి అల్లంపెల్లి, సింగపూర్ ఘటనల్లో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరులకు వందనం అంటూ వారి త్యాగాలను స్మరించారు. కార్యక్రమంలో జిల్లా ఏఎస్పీ రాజేష్ మీనా, ఖానాపూర్ సీఐ అజయ్ కుమార్, తహసీల్దార్ సుజాత, ఎస్సై రాహుల్ గైక్వాడ్ సహాసర్కిల్ పరిధిలోని పలువురు ఎస్సైలు, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మాజీద్, సత్తెనపల్లి పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి ఆమంద శ్రీనివాస్, స్థానిక యువకులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం

బైంసా, అక్టోబరు31 (ఆంధ్రజ్యోతి): బైంసాలో శుక్రవారం జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పట్టణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో స్థానిక పార్డీ (బి) బైపాస్ రోడ్డు మార్గంలో రన్ ఫర్ యూనిటీ పేరిట 2కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్‌కుమార్ జెండా ఊపి 2కే రన్‌ను ప్రారంభించారు. ఇందులో మున్సిపల్ కమిషనర్ రాజేష్‌కుమార్, సీఐ గోపీనాథ్, తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సభ్యుడు బాజీరావ్, ఆరోగ్యభారతి జిల్లా సంయోజక్ డా.ఎం.రామకృష్ణగౌడ్, శ్రీలక్ష్మీనరసింహ యోగ్ పీఠ్ ప్రతినిధి డా.మహిపాల్, వివేకానంద అవాస అధ్యక్షుడు శైలేష్ మహాశెట్టివార్, లయన్స్ క్లబ్ ప్రతినిధి డా.ముత్యంరెడ్డి, ఎంసీటీ చైర్మెన్ డా.నగేష్, ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్‌తో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, వివిధ వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ మాట్లాడుతూ దేశ సమగ్రతకు,ఐక్యతకు కృషిచేసిన మహోన్నత మూర్తి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అని కొనియాడారు. సమైక్యత కోసం పాటుపడేందుకు యూనిటీ ఫర్ రన్‌లో పాల్గొన్న వారందరూ ప్రతిజ్ఞ చేశారు.

ముథోల్‌లో పోలీసుల ఆధ్వర్యంలో 2కే రన్

ముథోల్: నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ముథోల్ పోలీస్ ఆధ్వర్యంలో ఏక్తా దివాస్ కార్యక్రమంలో భాగంగా 2కే రన్ శుక్రవారం ఉదయం 6 గంటలకు ముథోల్ సీఐ మల్లేష్ నేతృత్వంలో నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి కంటి దవాఖాన వరకు 2కే రన్ నిర్వహించారు. కార్యక్రమంలో ముథోల్ సీఐ మల్లేష్‌తో పాటు ఎస్సై బిట్ల పెర్సెస్, పోలీస్ సిబ్బంది, మండలంలోని ఆయా గ్రామాల యువకులు, తదితరులు పాల్గొన్నారు.

కుంటాలలో..

కుంటాల: కుంటాల మండలంలో శుక్రవారం వల్లబాయ్ పటేల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నిర్మల్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వల్లబాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా కుంటాల పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి కార్యక్రమంలో రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కుంటాల పోలీస్‌స్టేషన్ నుండి ఓలా ఎక్స్ రోడ్డు వరకు రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. సామాజిక ఐక్యమత్యానికి ప్రతీకగా ఈ కార్యక్రమానికి మండల కేంద్రంలోని పలువురు యువకులతోపాటు స్థానిక విజయ సాయి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



బైంసా 2కే రన్‌లో పాల్గొన్న ఏఎస్పీ అవినాష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్

ఏక్తాదివాస్‌లో భాగంగా 2కే రన్

బాసర, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం బాసరలో శుక్రవారం ఏక్తాదివాస్‌ను పురష్కరించుకొని ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో 2కే రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామయువకులు, పోలీసు సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొని రెండు కిలోమీటర్ల వరకు పరుగెత్తారు. అనంతరం ఎస్సై శ్రీనివాస్ ప్రతి ఒక్కరు రన్నింగ్, వ్యాయామం ను తమ దినచర్యలో భాగంగా చేసుకోవాలన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న పోలీసులు, విద్యార్థులు, యువకులు



ముథోల్‌లో 2కే రన్‌లో పాల్గొన్న పోలీసులు, యువకులు



బాసరలో 2కే రన్‌లో పాల్గొన్న పోలీసులు, యువకులు

ఘనంగా సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి

నిర్మల్‌చైన్‌గేట్, అక్టోబరు31 (ఆంధ్రజ్యోతి): బీజేపీ నిర్మల్ కార్యాలయం ఇంద్రానగర్‌లో శుక్రవారం సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఆదిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్ భూమయ్య మాట్లాడుతూ నిజాం మెడలు వంచి, రజాకార్లను తరిమికొట్టి, స్వతంత్ర్య భారత దేశంలో తెలంగాణను ఐక్యం చేసిన ధీరోద్ధాత్తుడని అన్నారు. మాజీ ఉప ప్రధాని, ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని వారికి ఘననివాళులర్పించారు. కార్యక్రమంలో నిర్మల్ అసెంబ్లీ కన్వీనర్ గాదె విలాస్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దశరథ్ పోశెట్టి, బీజేపీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు అలివేలు, కమల్ నయన్, బీజేపీ నిర్మల్ జిల్లా మాజీ కార్యదర్శి కొరిపెల్లి శ్రావణ్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.


విజయ స్కూల్‌లో..

నిర్మల్‌రూరల్: సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతిని విజయ స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మంచిర్యాల నాగభూషణం మాట్లాడారు. భారతదేశంలో మొత్తం 565 స్వదేశీ సంస్థానాలు సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఏకీకృతం అయ్యాయని, అందుకే సర్దార్ పటేల్ జయంతి రోజున జాతీయ సమైక్యత ఐక్యతను ప్రోత్సహించడానికి జరుపుకుంటారని వివరించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆయన భారతదేశ తొలి ఉపప్రధాని, హోంమంత్రి, ఉక్కు మనిషిగా ప్రసిద్ధి చెందారని ప్రిన్సిపాల్ మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

సేవా దృక్పథంతో ముందుకు సాగాలి



ఎన్ఎస్ఎస్ ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏఎస్పీ అవినాష్‌కుమార్

బైంసారూరల్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): గోపాల్‌రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బైంసా జాతీయ సేవా పథకం వటోలి గ్రామంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ను ఉద్దేశించి బైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కాలేజీ టు విలేజ్ అని ఎన్ఎస్ఎస్‌లో భాగంగా గ్రామాల్లోకి వచ్చి వివిధ కార్యక్రమాలు చేయడం స్వచ్ఛభారత్ మొక్కలునాటడం, సామాజిక సర్వే చేస్తూ గ్రామ స్థులను ప్లాస్టిక్ నివారణతోపాటు సామాజిక అంశాలపైన అవగాహన కల్పించడం అభినందనీ యమన్నారు. కళాశాలప్రిన్సిపాల్ బుచ్చయ్య మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఏడు రోజుల స్పెషల్ క్యాంపులో ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రైజ్‌మనీతోపాటు వారిని అభినందిస్తూ ఏడు రోజుల క్యాంపులో ఉత్తమంగా సేవలు అందించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్, కార్యాలయ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ వారిని అభినం దిస్తూ వివిధ బహుమతులను అందించారు.


ఉట్నూర్‌లో ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఇందిరాకు ఘన నివాళి

ఉట్నూర్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): దివంగత ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అభివృద్ధికి ఆమె ఎనలేని కృషి చేశారని, వారి హయాంలోనే దేశం అభివృద్ధిలో దూసుకుపోయిందని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తపల్లి మహేందర్, మాజీ సర్పంచ్ పెందూరుకళావతి బండు, నాయకులు షేక్ హైమద్, మూతిగంగాధర్, పరమేశ్వర్, సులేమాన్ తదితరులున్నారు.

బోథ్: తొలి మహిళా ప్రధానిగా దేశానికి సేవలందించిన దివంగత ఇందిరగాంధీ సేవలు దేశ ప్రజలు మర్చిపోలేరని కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల పోతన్న పేర్కొన్నారు. శుక్రవారం ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో ఆమె చేసిన కృషి ఎంతో ఉందన్నారు. నిరుపేద ప్రజలకు బ్యాంకులను సేవలు అందించాలన్న ఉద్దేశంతో 14 బ్యాంకులను జాతీయ చేసింది అన్నారు. పేదరిక నిర్మూలనకు ఆమె చేసిన కృషి వల్ల దేశం అభివృద్ధిలో ఉందన్నారు. విద్యారంగంలో పెను మార్పులు తీసుకు వచ్చింది అన్నారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

'పది' లక్ష్యం.. వంద శాతం

- అగ్రశ్రేణి ఫలితాల కోసం 'మిషిన్ లక్ష్యం'
- నేటి నుంచి ఆశ్రమ పాఠశాలల్లో అమలు
- ఉపాధ్యాయులకు శిక్షణ పూర్తి
- మంచి మార్కుల సాధన కోసం ప్రత్యేక ప్రణాళిక

ఉట్నూర్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): ఉట్నూర్ ఐటీడీఏ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలో కొనసాగుతున్న గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో పదవ తరగతి చదువుకుంటున్న గిరిజన విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించేలా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు మిషన్ లక్ష్యం అమలు చేస్తున్నారు. ఇప్పటికే గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించేలా ఉ పాధ్యాయులకు విషయ నిపుణుల చేత శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేశారు. శనివారం నుంచి మిషన్ లక్ష్యంలో భాగంగా ప్రతీ గిరిజన విద్యార్థి పదవ తరగతిలో ఉత్తీర్ణులు కావాలని, గత సంవత్సరం తరహాలోనే వందశాతం ఫలితాలు సాధించాలని ఆదేశించారు.


ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న పదవ తరగతి విద్యార్థినులు


పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు టెస్టులు నిర్వహిస్తున్న దృశ్యం

ఉమ్మడిజిల్లాలో 3,868మంది విద్యార్థులు

ఉమ్మడి జిల్లాలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో 3,868 మంది గిరిజన విద్యార్థులు పదో తరగతి చదువుకుంటున్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని 45ఆశ్రమ పాఠశాలల్లో 1685 మంది విద్యార్థులు కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 15 పాఠశాలల్లో 1312 మంది, మంచిర్యాల జిల్లాలో 15 పాఠశాలల్లో 432 మంది, నిర్మల్ జిల్లాలోని 13 ఆశ్రమ పాఠశాలల్లో 439 మంది గిరిజన విద్యార్థులు చదువుకుంటున్నారు.

రోజువారి ప్రణాళిక

ఉదయం 8గంటల నుంచి 9గంటల వరకు విద్యార్థులకు నాలెడ్జ్ అసైన్మెంట్ పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రతిరోజు రాత్రి స్టడీ అవర్స్ పర్యవేక్షణ కోసం ఉపాధ్యాయులను నియమించారు. పదో తరగతి విద్యార్థులకు ప్రతిరోజు ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నారు. విద్యార్థులు ఎలా చదువుకుంటున్నారో పరిశీలించడానికి విషయ నిపుణుల చేత కాంప్లిమెంటరీ బృందాలు ఏర్పాటు చేశారు. పరీక్షలు బాగా రాసే విధంగా తర్ఫీదు ఇవ్వడంతో పాటు ఉత్తమ మార్కులు సాధించేలా మెలకువలు వివరిస్తారు.

సెంట్ పెర్సెంట్ లక్ష్యంగా కృషి

: ఖుష్బుగుప్తా, పీవో, ఐటీడీఏ ఉట్నూర్



గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు 100 శాతం ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక మెటీరియల్ అందించడం జరిగింది. ఇప్పటికే ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు టెస్టులు పెట్టడం జరిగింది.

ఉత్తీర్ణత లక్ష్యంగా పర్యవేక్షణ

: అంబాజి జాదవ్, డీడీ, ఐటీడీఏ ఉట్నూర్



మిషన్ లక్ష్యం ద్వారా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు గత సంవత్సరం తరహాలోనే ఈ సంవత్సరం ఫలితాలు సాధిస్తాం. వంద రోజుల ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నాం. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత లక్ష్యంగా ఏటీడీఓలు, ఏసీఎంఓల ద్వారా ప్రత్యేక పర్యవేక్షణ చేస్తాం

విద్యార్థులకు స్టడి మెటీరియల్ అందించాం

: ఆత్రం జగన్, ఏసీఎంఓ



గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుకుంటున్న 10వ తరగతి విద్యార్థులకు స్టడి మెటీరియల్ ప్రత్యేకంగా అందించాం. విద్యార్థులు సులువుగా అర్థం చేసుకునే విధంగా కంపాక్ట్ స్టడి మెటీరియల్ రూపొందించాం. విషయ నిపుణుల ద్వారా ఉపాధ్యాయులకు శిక్షణలు పూర్తి చేశాం.

నాణ్యత.. నగుబాటు

(5వ పేజీ తరువాయి...)

ముందే సిమెంట్ నిర్మాణాలు బీటలు వారుతున్నాయి. నాణ్యత లోపాలను కప్పిపుచ్చుకునేందుకు పైపైన సిమెంట్ పూతలను పూస్తూ చేతులు దులుపుకుంటున్నారు. నాణ్యత ప్రమాణాలను పాటించకుండా కంకర, ఇసుకను కలిపి కల్వర్టులను నిర్మిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకుండా పనులు చేయడమే ఇలాంటి పరిస్థితికి కారణమంటున్నారు. హైవే అధికారులు నిర్మల్ జిల్లా కేంద్రం నుంచి పనులను పర్యవేక్షిస్తున్నారు. అధికారులు అందుబాటులో లేకపోవడంతో ఇష్టారాజ్యంగా పనులు చేపడుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. బోరజ్ నుంచి బేల మహారాష్ట్ర సరిహద్దు వరకు నిర్మించిన ఏ ఒక్క కల్వర్టు పనులు నాణ్యతగా నిర్మించిన దాఖలాలు కనిపించడం లేదు. ఇది వరకు చేపట్టిన పనులపై క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీలు చేస్తే ఎన్నో లోపాలు బయటపడే అవకాశం ఉందంటున్నారు.

కంకరతేలి గుంతలదారి

ప్రారంభానికి ముందే రహదారిపై గుంతలు పడి ప్రయాణం ఇబ్బందికరంగా మారింది. ఈ రహదారి మీదుగా నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ముఖ్యంగా భారీ వాహనాలు మహారాష్ట్ర నుంచి జిల్లా మీదుగానే ఇతర ప్రాంతాలకు వెళ్తాయి. వాహనాల రాకపోకలకు కంకర తేలి గుంతలు పడుతున్నాయి. ఎత్తు పల్లాలుగా రోడ్డను నిర్మించడంతో వాహనాలు అదుపు తప్పే ప్రమాదం ఉందంటున్నారు. జైనథ్ మండలం దీపాయిగూడ ఎక్స్‌రోడ్, నిరాల గ్రామ సమీపంలో రహదారి పై గుంతలు పడడంతో తాత్కాలిక మరమ్మతులను చేపట్టారు. అయినా కురుస్తున్న వర్షాలకు మళ్లీ భారీ గుంతలు ఏర్పడుతున్నాయి. పదేళ్ల పాటు రహదారి నిర్వహణ బాధ్యత సంబంధిత కాంట్రాక్టర్‌దే అయినా ఏర్పడుతున్న గుంతలతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. అతుకుల బొంతగా మారుతున్న రహదారితో నిత్యం అవస్థలు పడుతున్నామని ప్రయాణికులు పేర్కొంటున్నారు. ఇకనైనా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పనులను నాణ్యతగా చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

క్రైం సమాచారం

అదృశ్యమైన వ్యక్తి.. చివరకు శవమై

లోకేశ్వరం, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామానికి చెందిన దండు చిన్న భోజన్న(64) శ్రీరామ్‌సాగర్ బ్యాక్ వాటర్‌లో శవమై కనిపించిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. భోజన్న మతిస్థిమితం కోల్పోయి వారం రోజుల క్రితం ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు 4 రోజుల క్రితం పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు ఇవ్వగా మిస్సింగ్ కేసు నమోదు చేయడమైంది. శుక్రవారం అతని మృత దేహం శ్రీరామ్‌సాగర్ బ్యాక్ వాటర్‌లో లభించింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించామని లోకేశ్వరం ఎస్సై అశోక్ తెలిపారు.

పోలీసు స్టేషన్ నుంచి నిందితుని పరారీ

బోథ్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): బోథ్ పోలీసు స్టేషన్‌లో నుంచి నిందితునిగా పోలీసుల అదుపులో ఉన్న కోటాకే గ్రామానికి చెందిన సత్యనారాయణ పోలీసుల కళ్లు కప్పి పరారయ్యారు. సోనాల మండలంలోని కోట (కే) గ్రామానికి చెందిన ఇందిరమ్మ లబ్ధిదారుడు మారుతిని చెట్టుకు కట్టివేసిన సంఘటనలు నిందితుడైన ఈయనను జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అదుపులోకి తీసుకున్నారు. అయితే బుధవారం పోలీసుల అదుపులో ఉన్న ఈయన మూత్రవిసర్జనక కను వెళ్లి పరారైనట్లు తెలిసింది. అయితే సరైన సంఘటనను బయటపడకుండా జాగ్రత్త వహించారు. నిందితుడు పరారీ అయిన విషయాన్ని గమనించిన పోలీసులు ఆయన కోసం గాలిస్తున్నారు. కాగా నిందితునిపై పరారీ అయినట్లు కేసు నమోదు చేసినట్లు పోలీసు వర్గాల వారు అంటున్నారు. ఏది ఏమైనా పోలీసులను నమ్మించి పరారీ అయిన సత్యనారాయణ కోసం ఇరువురు పోలీసు అధికారులు గాలిస్తున్నట్లు తెలిసింది.

'చెకుముకి' సంబురాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ఉట్నూర్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): పాఠశాలలో విద్యార్థుల్లో శాస్త్రీయ దృ కృథం, సైన్స్‌పట్ల ఆసక్తిని పెంపొందించడానికి చెకుముకి సైన్స్‌పోటీలు నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు దండనాయక ఉమాకాంత్ ప్రకటించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో ఇన్‌చార్జీ జిల్లా విద్యాధికారి, ఐటీడీఏ పీఓ ఖుష్బుగుప్తాచేతుల మీదుగా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉమాకాంత్ మాట్లాడుతూ ఈ చెకుముకి సైన్స్ సంబరాలు పాఠశాల స్థాయిలో నవంబరు 7వ తేదీ, మండల స్థాయిలో నవంబరు 21వ తేదీ, జిల్లా స్థాయిలో నవంబరు 28 పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలల 8, 9, 10వ తరగతి విద్యార్థులు పాల్గొనడానికి అర్హులన్నారు. ఈసారి రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు కరీంనగర్ పట్టణంలో డిసెంబరు 12, 13, 14వ తేదీల్లో నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని పాఠశాలలో ఈ పరీక్షను రాయించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ జగన్, రాష్ట్ర కార్యదర్శి నూతుల రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెంటపర్తి ఊశన్న, జిల్లా నాయకులు ఉల్లెంగుల గంగన్న, జాదవ్‌జవేందర్, వేముల నాగరాజులు పాల్గొన్నారు.

'లంబాడీలను జాబితా నుంచి తొలగించాలి'

ఉట్నూర్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల (నవంబరు)23న చలో ఉట్నూర్ తలపెట్టడం జరిగిందని, ఆదివాసీ బచావో, లంబాడా హటావో అనే ప్రధాన నినాదంతో లంబాలను తొలగించాలనే ఏకైక డిమాండ్‌తో ధర్మ యుద్ధం భారీ బహిరంగ షభ నిర్వహించనున్నామని తుడందెబ్బ జిల్లా అధ్యక్షుడు పెందూరు దాదిరావు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రెస్‌భవన్ ఆవరణలో జిల్లా రాయిసెంటర్ అధ్యక్షుడు మేస్రం దుర్గుపటేల్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు సెడ్మాకి రామారావుతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ నవంబరు 23న ఉట్నూర్‌లోని ఎంపీడీఓ గ్రౌండ్‌లో ధర్మ యుద్ధం భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఇందులో ఆదివాసీ సేనా జిల్లా అధ్యక్షులు రాయిసిడాం జంగు, తుడందెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు ప్రధన్‌సంఘం జిల్లా అధ్యక్షుడు ఉయిక సుదర్శన్, అంద్ సమాజ్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు మోకాడేవిష్ణు, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిడాంజంగ్‌దేవ్, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనక గణేష్, జిల్లా రాయి సెంటర్ కోశాధికారి మడావి ఆనంద్‌రావు, తుడందెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు మేస్రం మాణిక్‌రావు, మత్తడిసార్మెడి నైతం చిత్రుపటేల్, పూర్కచిత్రు, ఆడ శ్రీరాం, తదితరులు పాల్గొన్నారు.

దివంగత ప్రధానులకు ఘన నివాళి

ఆదిలాబాద్(మావల), అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): దివంగత ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి, సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి వారికీ ఘన నివాళులు అర్పించారు. మండలం కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పటేల్, ఇందిరాగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో రహీం భాయ్, ఎం.డి. ఆఫీసర్, ఎస్‌కే ఖలీల్, మాజీ టౌన్ ప్రెసిడెంట్ వసీం, ఎం.డి. ముర్తుజా, సమీర్, ఎస్‌కే ఫయిామ్, ఎస్‌కే అలీం, కొదురుపాక సురేష్కుమార్, గౌతమ్, నవీన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రాజన్న, రహీం ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల సాధనే లక్ష్యంగా పోరాటాలు

ఆదిలాబాద్(ఆదిలాబాద్ టౌన్), అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): కార్మికుల హక్కుల కోసం అనేక చట్టాలను సాధించిన ఘనత ఏఐటీయూసీకి ఉందని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.విలాస్ అన్నారు. శుక్రవారం ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భుక్తాపూర్ లో సంఘం జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి నేతలకు తినిపించారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమాలు, విజయలను తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్. విలాస్ మాట్లాడుతూ... బ్రిటిష్ కాలంలో ఏఐటీయూసీ పోరాటాల కారణంగానే 44 చట్టాలను సాధించినట్లు తెలిపారు. కార్మికుల శ్రేయస్సు కోసం నాలుగు కోడ్ లుగా మార్చినట్లు బీజేపీ చెప్తున్నా... కేవలం కార్పొరేట్ సంస్థలకు లాభం చేసేల ఉన్నాయన్నారు. ఐక్య ఉద్యమాలతో బీజేపీకి తగిన గుణపాఠం చెబుతామన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సిర్రదేవేందర్, గోవర్ధన్, గాజంగుల రాజు, రాజన్న, గంగయ్య, రమణ, ఉస్మాన్, అశన్న, నరేందర్, మండలాల కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

ఆదిలాబాద్(ఆదిలాబాద్ టౌన్), అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం వందశాతం సాధించేలా సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన సమీక్షా సమావేశంలో జూనియర్ లెక్చరర్‌లు, ప్రిన్సిపల్స్, సంక్షేమ శాఖాధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇంటర్ విద్యా సంవత్సరంలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తెలుసుకోవాలని సూచించారు. ప్రతీ కళాశాలలో వందశాతం విద్యార్థుల హాజరు, పరీక్షల్లో ప్రగతిశీలత, విద్యా ప్రమాణాల పెంపుకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. వెనుకబడిన వారికి ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించడం, కళాశాల వారీగా పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నేరుగా సంప్రదించి హాజరు శాతం మెరుగుపర్చాలని, సంక్షేమ శాఖలు, విద్యాశాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విద్యా నాణ్యతతో పాటు ప్రతి కళాశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గణేష్ జాదవ్, సంక్షేమ శాఖ అధికారులు సునీత, రాజలింగు, ఖలీం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షి షా

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నేరడిగొండ, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో బజార్‌హత్నూర్ మండలంలోని బాలన్ పూర్ గ్రామస్థులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో బీజేపీ బోథ్ అధ్యక్షుడు మెస్రం ప్రకాష్ వారితో పాటు పలువురు ఉన్నారు. ఇందులో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఆడే వసంత్ రావు, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తిత్రే నారాయణ్ సింగ్, సిరికొండ మండల అధ్యక్షుడు షేక్ ఇమామ్, సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, సాబ్లే కర్తర్ సింగ్, తదితరులు ఉన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి

ఇంద్రవెల్లి, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): పాడి రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పక వేయించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రామారావు అన్నారు. శుక్రవారం మండలంలోని మర్కగూడ గ్రామంలో చేపట్టిన ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఆర్థికంగా నష్టం చేసే వ్యాధులలో గాలికుంటు ఒకట అన్నారు. తర్వాత గ్రామంలో పశువులకు టీకాలు వేశారు. పశు వైద్యాధికారి డాక్టర్ రాథోడ్ సుభాష్, సిబ్బంది జాదవ్ హీరాలాల్, రాందాస్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

తలమడుగు: పశువులకు గాలి కుంటి వ్యాధి రాకుండా తప్పకుండా టీకాలు వేయించుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ మేకల లావణ్య కోరారు. శుక్రవారం మండలంలోని మారుమూల గిరిజన గ్రామాలైన ఉమ్రి, కోసాయి, దేగమ్మ గ్రామాల్లో పశువులకు గాలికుంటు టీకాలను వేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.

పౌరులు తమ హక్కులను పొందాలి

ఆదిలాబాద్(సిరికొండ), అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): సమాజంలోని పౌరులందరూ తమ హక్కులను పొందాలని తహసీల్దార్ తుకారాం అన్నారు. మండలంలోని సోంపెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం పౌరహక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్‌డే) సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి పౌరుడు తమ హక్కులను వినియోగించుకోవడంతోపాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ సూచించారు. నిమ్న జాతుల వారిని కించపరిస్తే చట్టప్రకారం శిక్ష పడుతుందన్నారు. ఈ సదస్సులో ఏఎస్సై బలరామ్,సర్వేయర్ గణేష్, ఆర్ఐ రాజేశ్వర్, మాజీ సర్పంచ్ కదం సూర్యకాంత్, గ్రామస్తులు గడ్డం కిషన్, తదితరులు పాల్గొన్నారు.

ఔషధ మొక్కలు నాటిన గ్రామస్థులు

భీంపూర్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): మండలంలోని గోమూత్రీ పాఠశాలలో శుక్రవారం గ్రామస్తుల సహకారంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి పాఠశాల ఆవరణలో శుక్రవారం ఔషధ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యావాలంటరీ అవసరమని ప్రధానోపాధ్యాయుడు ప్రియతం కోరగా సహకారం అందిస్తామని గ్రామస్తులు తెలిపారు. పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాల్లో కూడా గ్రామస్తుల సహకారం ఉంటుందని గ్రామ పెద్దలు తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల పనుల పరిశీలన

బోథ్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): మండలంలోని సొంగ్వి గ్రామ పంచాయతీ పరిధిలోని రాంనగర్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంళ్లను బోథ్ ఎంపీడీవో రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులే ఇళ్లను నిర్మించుకోవాలని, కాంట్రాక్టర్లకు అవకాశం ఇవ్వొద్దన్నారు. ఆయన వెంట హౌజిగ్ ఏఈ జల్సా, ఈసీ మధు, పంచాయతీ కార్యదర్శి అరుంధతి ఉన్నారు.


నాగుపామును పట్టుకున్న యువకుడు

హడలెత్తించిన ఆరడుగుల నాగుపాము

బోత్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం సమీపంలో తూము సుదర్శన్‌కు చెందిన పశువుల పాకలో ఆరడుగుల నాగుపాము హడలెత్తించింది. పాము పూసలు కొడుతు ఎవరిని పశువుల పాకలోకి రానివ్వక పోవడంతో పాములు పట్టే వ్యక్తికి సమాచారం అందించారు. దీంతో ఆయన పాముని పట్టుకుని అడవిలోకి వదిలి వేయడం జరిగింది.

108 కార్యాలయంలో పాము కలకలం


కార్యాలయంలో సంచరిస్తున్న పాము

తాంసి: మండల కేంద్రంలోని 108 కార్యాలయంలో పాము కలకలం రేపింది. శుక్రవారం తెల్లవారు జామున కార్యాలయంలో నిద్రించిన పైలెట్ పొచ్చన్న కాలకృత్యాలు తీర్చుకోవడానికి బయటకు వెళ్లి తిరిగి గదిలోకి వచ్చాడు. ఆ సమయంలో ఈఎంటీ గజానన్ పై పాము ఉండటాన్ని చూసిన పొచ్చన్న అతన్ని అప్రమత్తం చేశాడు. గజానన్‌కు పాము కాటు వేసిందనే అనుమానంతో జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రిలో పరీక్షలు చేయగా రిపోర్టు నార్మల్ రావడంతో ఊపిరి పీల్చుకున్నారు. కార్యాలయంలో వాష్ రూమ్ శిథిలావస్థకు చేరడంతో తరచూ పాములు వస్తున్నాయని సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

దేశ సమగ్రత, ఐక్యత కోసం పటేల్ కృషి

(5వ పేజీ తరువాయి...)


దేశం ఒక ఏకైక దేశంగా ఆవిర్భవించిందని, ఆయన చూపిన మార్గంలో నడుస్తేనే నిజమైన జాతీయ ఐక్యత సాధ్యమవుతుందన్నారు. క్రమశిక్షణతో ఎలాంటి చెడుఅలవాట్లు లేకుండా ఉన్నత వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా ఎదగాలన్నారు. భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలు, డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్, ఐపీఎస్‌లు అవతారన్నారు. ఇచ్చోడ పట్టణ యువకులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నార్నూర్: జాతీయ ఐక్యత దినోత్సవం రన్ ఫర్ యూనిటీలో భాగంగా సమగ్రత కోసం ప్రతీఒక్కరు కృషి చేయాలని ఎస్సై కె.అఖిల్ అన్నారు. శుక్రవారం భారత ఐక్యతా స్ఫూర్తికి ప్రతీక సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని మండలకేంద్రంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు. కార్యక్రమంలో దళితరత్న అవార్డు గ్రహీత కొర్రెల మహేందర్, రవ, సిద్ధార్థ పోలీస్ సిబ్బంది కృష్ణ, యువకులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని స్థానిక ఆదివాసీ గిరిజన అమరవీరుల స్తూపం నుంచి పోలీసు శాఖ ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించారు. సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో భాగంగా 2కే రన్‌ను ఎస్సై ఇ.సాయన్న ప్రారంభించారు. ఇందులో చిన్నాపెద్దా అనే తేడా లేకుండా స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అంతకుముందు ఎస్సై ఇ.సాయన్న మాట్లాడారు. కార్యక్రమంలో స్థానికులు, క్రీడాకారులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భీంపూర్: ఉక్కు మనిషి, దేశ తొలి హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా భీంపూర్ ఎస్ఐ విక్రమ్ రన్ ఫర్ యూనిటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల యువత శుక్రవారం ఉదయం పెద్దఎత్తున వచ్చి రెండు కిలో మీటర్ల రన్నింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు. హెడ్ కానిస్టేబుల్ గంగారెడ్డి, కానిస్టేబుల్‌లు సంజయ్, మధుకర్, మహేందర్, హోం గార్డ్స్ విఠల్, గోపాల్, భీంపూర్, మాజీ సర్పంచ్ లింబాజీ, యువజన సంఘాల నాయకులు మల్లెల స్వామి, రామ్‌ప్రసాద్, అక్షయ్, మేకల ప్రణయ్, గడ్డం సన్ని, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.


ఇంద్రవెల్లిలో బహుమతులు అందజేస్తున్న ఎస్సై ఇ.సాయన్న


రాయిగూడలో పాల్గొన్న ఏఎస్సై రమేష్, ప్రిన్సిపాల్ ఆత్రం భాస్కర్


నేరడిగొండ: సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నేరడిగొండ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నేరడిగొండ అంబేద్కర్ సెంటర్ వద్ద ప్రారంభమైన 2కే రన్, ప్రధాన విధుల గుండా కొనసాగింది. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దేశ ఐక్యత, సమగ్రతకు ప్రతీకగా నిలిచే రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఎస్సై ఇమ్రాన్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సభనా తరణ్ణం, మండల ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్(సిరికొండ): సిరికొండ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏఎస్సై కాత్లే రమేష్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల రాయిగూడ ప్రిన్సిపాల్ ఆత్రం భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్ ప్రకాష్, రామ్ కుమార్, గజానంద్ నాయక్, శంభు, పోలీస్ సిబ్బంది పండిత్, భరత్, మహేందర్, మదన్, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్(తాంసి): సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150వ జయంతిని, పోలీసుల అమరవీరుల వారోత్సవలను పురస్కరించుకొని తాంసి పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం పరుగు పంద్యాన్ని నిర్వహించారు. స్థానిక స్టేషన్ నుంచి రెండు కిలోమీటర్ల వరకు ఈ పరుగు పందాన్ని నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన యువత, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు. పరుగు పందెంలో పాల్గొన్న వారికి ఎలాంటి అపాయం జరగకుండా పోలీసులు గట్టి ఏర్పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జీవన్ రెడ్డి మాట్లాడుతూ పోలీసుల సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా యువత అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనవద్దని విన్నవించారు. ఈ సందర్భంగా ముందు వరుసలో గెలుపొందిన పోటీదారులకు బహుమతులు ప్రదానం చేశారు.

andhrajyothy.com

ఆంధ్రజ్యోతి



5

ఆదిలాబాద్
జిల్లా వార్తలు
శనివారం 1 నవంబరు 2025

108 కార్యాలయంలో పాము కలకలం 7
పోలీసు అమరుల త్యాగం మరువలేనిది 6
ముగిసిన ఆంగ్ల భాషా తరగతులు 6
'చెకుముఖి' వాల్ పోస్టర్ ఆవిష్కరణ 7

యువతకు నైపుణ్యాలు, సృజనాత్మకత అవసరం

» జిల్లాకేంద్రంలో 'బోస్ ఫెలోషిప్'ను ప్రారంభించిన కలెక్టర్ రాజర్షి షా


బోస్ ఫెలోషిప్ కిట్లను అందిస్తున్న కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్(ఆదిలాబాద్ టౌన్), అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): యువత సమాజంలో సానుకూల మార్పు సృష్టించాలంటే విద్యతో పాటు నైపుణ్యాలు, సృజనాత్మకత కూడా అవసరమని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. యువత తమ ప్రతిభను ప్రదర్శించి, సామాజిక అభివృద్ధికి దోహదపడాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సాంకేతిక శిక్షణ, అభివృద్ధి సంస్థలో బోస్ ఫెలోషిప్ సామాజిక సంస్థ భారత్ దేకో ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్‌షాప్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంలో సమాజంలో స్థిరమైన మార్పు రావాలంటే విద్యతో పాటు సమర్థవంతమైన నైపుణ్యాలు కూడా అవసరమని ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఫెలోషిప్ యువతకు సృజనాత్మక ఆలోచనలకు ప్రేరణనిస్తుందని కలెక్టర్ తెలిపారు. వలంటీర్లు స్థానిక పాఠశాలల్లో విద్యార్థులకు బోధన అందించనున్నారని, ఐదు రోజుల వర్క్‌షాప్‌లో పాల్గొన్న 75 మంది వలంటీర్లను కలెక్టర్ అభినందించారు. పలు అంశాలపై ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం వర్క్‌షాప్‌లో పాల్గొన్న వలంటీర్లు తమ అనుభవాలను పంచుకున్నారు. వాలంటీర్లకు బోస్ ఫెలోషిప్ కిట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో భారత్ దేకో ప్రతినిధులు అనుశ్రీ, గిరికుమార్, అనూష, విశాల, శివాని, అంజలి, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

మరిన్ని వివరాలు 7వ పేజీలో....



● జైనథ్ మండలం దీపాయిగూడ ఎక్స్‌రోడ్ వద్ద రహదారిపై ఏర్పడిన గుంతలు

● నిరాల గ్రామ సమీపంలో పగుళ్లు తేలి కనిపిస్తున్న రహదారి

నాణ్యత.. నగుబాటు

జిల్లా మీదుగా.. వెళ్తున్న 353(బి) జాతీయ రహదారి విస్తరణ పనుల నాణ్యత నగుబాటుగా మారింది. రోడ్డు నిర్మాణ పనులను దక్కించుకున్న ఆర్‌బి గొట్కే కాంట్రాక్ట్ కంపెనీ ఇష్టారాజ్యంగా పనులు చేపడుతూ నాణ్యతకు ఎగనామం పెడుతోందన్న ఆరోపణలు వస్తున్నాయి.

ఆదిలాబాద్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): జిల్లాలో బోరజ్ నుంచి జైనథ్-బేల మండలాల మీదుగా ఉపాసనాల మహారాష్ట్ర సరిహద్దు వరకు చేపట్టిన 33.97 కిలోమీటర్ల రహదారి విస్తరణ పనులకు గాను ప్రభుత్వం రూ.194 కోట్ల నిధులను మంజూరు చేసింది. గత రెండేళ్ల క్రితం ప్రధాని నరేంద్రమోదీ జిల్లా పర్యటన సందర్భంగా పనులను ప్రారంభించారు. ఇప్పటి వరకు 60 శాతం పనులు పూర్తయినట్లు అధికారులు పేర్కొంటున్నారు. అయితే పనుల్లో తీవ్ర జాప్యం, నాణ్యత లోపంపై ఇటీవల నేషనల్ హైవే అథారిటీ అధికారులు సంబంధిత కాంట్రాక్టు కంపెనీకి నోటీసులు జారీ చేశారు. అయినా రోడ్డు విస్తరణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి.

పనుల నాణ్యతపై నోటీసులు జారీ చేశాం

: సుభాష్, డీఈ, నేషనల్ హైవే

రహదారి పనులను నాణ్యతగా చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టు కంపెనీకి నోటీసులు జారీ చేయడం జరిగింది. పనులను నాణ్యతగా చేపట్టేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. పనులు పూర్తయిన తర్వాత ఫైనల్‌గా మరో లేయర్‌ను వేస్తాం. పదేళ్ల పాటు రహదారి నిర్వహణ బాధ్యత కాంట్రాక్టర్ పైననే ఉంటుంది. నాణ్యత లేని పనులను తొలగించి కొత్తగా పనులు చేపట్టాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించడం జరిగింది.

రోడ్డు విస్తరణ పనుల్లో నాణ్యతకు ఎగనామం

మూన్నాళ్ల ముచ్చటేనా?

జాతీయ రహదారి విస్తరణ పనులు నాణ్యత లోపంతో అధ్వానంగా మారుతున్నాయి. పది కాలాల పాటు పదిలంగా ఉండాల్సిన పనులు మున్నాళ్ల ముచ్చటగానే మారుతున్నాయి. మొదటి నుంచి సంబంధిత కాంట్రాక్టు కంపెనీ చేపట్టిన పనుల తీరుపై తీవ్ర విమర్శలు, ఫిర్యాదులు వస్తున్నాయి. అయినా అధికారులు నాణ్యతపై దృష్టి సారించడం లేదంటున్నారు. ప్రారంభానికి ముందే పగుళ్లు తేలి కనిపిస్తున్నాయి. పాత బీటీని పూర్తిగా తొలగించి కొత్త బీటీ వేయాల్సి ఉన్న అధికారులు అవేమీ పట్టించుకోలేదంటున్నారు. గ్రావెల్ పనులను అడ్డగోలుగా చేపట్టడంతో చాలా చోట్ల ఇప్పుడే బీటీ కంకర తేలి కనిపిస్తుంది. ఫైనల్‌గా మరో లేయర్‌ను వేయిస్తామని అధికారులు చెబుతున్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.


రహదారిపై నాసిరకంగా నిర్మించిన కల్వర్టులకు పైపైన పూసిన సిమెంట్ పూతలు

అడ్డగోలుగా కల్వర్టుల నిర్మాణం

రహదారిపై అడ్డగోలుగా నిర్మించిన కల్వర్టులు పూర్తిగా నాసిరకంగా మరి కనిపిస్తున్నాయి. పనులు పూర్తికాక

(తరువాయి 7వ పేజీలో....)

- బేల రహదారి విస్తరణ పనుల్లో కాంట్రాక్ట్ కంపెనీ ఇష్టారాజ్యం
- ప్రారంభానికి ముందే పగుళ్లు తేలి కనిపిస్తున్న పనులు
- బీటలు వారిన కల్వర్టులకు పైపై పూతలు
- గుంతలతో అతుకుల బొంతగా మారుతున్న రహదారి
- పనుల నాణ్యతపై నోటీసులు జారీ చేసినా.. మారని తీరు
- క్షేత్రస్థాయిలో నేషనల్ హైవే అధికారుల పర్యవేక్షణ కరువు


జ్యోతిని చేతపట్టుకుని రన్‌లో పాల్గొన్న కలెక్టర్ రాజర్షి షా

పోషకాహార ప్రాధాన్యతను ప్రతీ ఒక్కరు గుర్తించాలి: కలెక్టర్

ఆదిలాబాద్(ఆదిలాబాద్ టౌన్), అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): జాతీయ ఐక్యత దినోత్సవం, పోషణ మాసం వేడుకలు శుక్రవారం ఆదిలాబాద్‌లో ఘనంగా జరిగాయి. ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుంచి జిల్లా పరిషత్ హాల్ వరకు నిర్వహించిన ఐక్యత ర్యాలీని కలెక్టర్ రాజర్షి షా ప్రారంభించారు. విద్యార్థులు, అంగన్‌వాడీ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు దేశం ఒకటే-మనసులు కలవాలి, పటేల్ మన ప్రేరణ వంటి నినాదాలతో ఉత్సాహంగా నడిచారు. అనంతరం జిల్లా పరిషత్ హాల్‌లో జరిగిన సమావేశంలో కలెక్టర్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి, సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు ఆకట్టుకున్నాయి. పోషణ మాసం, ఎక్తా దివస్, దశ ముక్త భారత్ అంశాలపై అధికారులు, అంగన్‌వాడీ సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. పోషణ మాసం పోస్టర్లను అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశేష సేవలందించిన అంగన్‌వాడీ సిబ్బందిని ప్రశంసాపత్రాలతో సత్కరించారు. స్వస్థ భారత్- పోషిత భారత్ అనే నినాదంతో రూపొందించిన ఫ్లెక్సీపై కలెక్టర్ సంతకం చేసి ప్రారంభించారు.అనంతరం రాజర్షి షా మాట్లాడారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సోమ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి మిల్కా, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయండి

బోథ్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): బోథ్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నరేందర్‌రెడ్డికి కలిసి స్థానిక గ్రామ అభివృద్ధి కమిటీ వారు వినతి పత్రం అందించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం వల్ల మండలంలోని పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారన్నారు. డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే పేద పిల్లలు ఉన్నత చదువులకు నోచుకుంటారని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షులు అల్లకొండ పోతున్న, ప్రధాన కార్యదర్శి సాయినాథ్‌గౌడ్, కోశాధికారి రమాకాంత్, నాయకులు గొల్లరాజుయాదవ్, నరసింహదాస్, తదితరులు పాల్గొన్నారు.


నరేందర్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న దృశ్యం


సొసైటీలో రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న జిల్లా అధికారి శ్రీధర్

రబీలో ఎరువుల కొరత లేకుండా చూడాలి

» జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్

తలమడుగు, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): జిల్లాలో రబీ పంట సాగు చేసే రైతులకు ఎలాంటి ఎరువుల కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో యూరియా, డీఏపీ, ఇతర ఎరువుల కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే రైతులు రబీ పంటను ప్రారంభించారని, శనగ వేరుశనగ, జొన్న, మొక్కజొన్న, ఇతర పంటలను సాగు చేసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇందులో సీఈవో మోతే శ్రీనివాస్, సిబ్బంది సాగర్, భీమావు, రమాకాంత్, సత్యనారాయణ, బబ్లు, తదితరులు పాల్గొన్నారు.

దేశ సమగ్రత, ఐక్యత కోసం పటేల్ కృషి

» ఉట్నూర్ ఏఎస్పీ కాజల్‌సింగ్ » ఉత్సాహంగా సాగిన రన్ ఫర్ యూనిటీ » జిల్లావ్యాప్తంగా సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి

ఆదిలాబాద్(ఆదిలాబాద్ టౌన్), అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): దేశ సమగ్రత, ఐక్యత కోసం దేశ మాజీ ఉప ప్రధాన మంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చేసిన కృషి ఎనలేనిదని ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్ అన్నారు. జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని 5కే రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాకేంద్రంలో ఇందిర ప్రియదర్శిని స్టేడియం నుంచి శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ సలోని చబ్రతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. స్టేడియం నుంచి ప్రారంభమైన 5కే రన్ పట్టణంలోని ప్రధాన కూడళ్ల సాగి తిరిగి స్టేడియం వరకు చేరుకుంది. ఈ సందర్భంగా ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్ మాట్లాడుతూ... దేశ సమగ్రతను కాపాడ్డానికి పటేల్ కృషి చేశారన్నారు. పోలీసు వ్యవస్థ సైతం స్వాతంత్ర భారతదేశాన్ని శాంతిభద్రతల పరిరక్షణను కాపాడుతూ నిరంతరం ప్రజా సేవలో ఉంటుందన్నారు. ప్రతీ ఒక్కరు దేశ ఐక్యతకు పాటుపడాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. మహనీయులు చేసిన కృషి గుర్తిస్తు వారి ఆశయ సాధన దిశగా సాగాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సురేంద్‌రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్.జీవన్ రెడ్డి, కమతం ఇంద్రవర్ధన్, డీవైఎస్ఓ జక్కుల శ్రీనివాస్, పోలీసులు అధికారులు పాల్గొన్నారు.



ఆదిలాబాద్‌లో 5కే రన్‌ను ప్రారంభిస్తున్న అధికారులు


ఇచ్చోడలో 2కే రన్ కార్యక్రమ అనంతరం మాట్లాడుతున్న సీఐ రాజు

ఉట్నూర్: భారత మాజీ ఉప ప్రధాని ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి పురస్కరించుకుని ఉట్నూర్ పోలీసుల ఆధ్వర్యంలో ఏకతా దివాస్ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రీయ ఏక్తా దివాస్ సందర్భంగ ఉదయం 6 గంటలకు మండల కేంద్రంలోని కొమురంభీం ప్రాంగణం నుంచి వినాయక్‌చౌక్ వరకు 2కే రన్ నిర్వహించారు. పోలీసు శాఖ సీఐ మడావి ప్రసాద్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. పటేల్ స్ఫూర్తితో యువత అన్ని రంగాలలో రాణించాలన్నారు. పోలీసు ఉద్యోగులతో పాటు స్థానిక నాయకులు, యువత పాల్గొన్నారు.


పరుగులో ఉత్సాహంగా పాల్గొన్న అధికారులు, యువత, చిన్నారులు



ఉట్నూర్‌లో ర్యాలీని ప్రారంభిస్తున్న సీఐ మడావి ప్రసాద్

ఇచ్చోడ: సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని నిర్మల్ బైపాస్ రోడ్డు నుంచి ఆదిలాబాద్ బైపాస్ రోడ్డు వరకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్ ఘనంగా కొనసాగింది. 2కే రన్ అనంతరం సీఐ రాజు మాట్లాడుతూ... పటేల్ కృషి వల్లనే

(తరువాయి 7వ పేజీలో....)

పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నార్నూర్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): భారీ వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోశాలని బీజేపీ మండల అధ్యక్షుడు బిక్కు రాథోడ్ తహసీల్దార్ జాడి రాజలింగుకు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎకరానికి రూ.50వేలు నష్టపరిహారం మంజూరు చేస్తూ రబీ సీజన్‌లో గోధుమ వేరుశనగ ఇతర విత్తనాలను రైతులకు ఉచితంగా అందించాలన్నారు. బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలు పూర్తిగా మాఫీ చేయాలని కోరారు. అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని తహసీల్దార్ అన్నారు. కార్యక్రమంలో రాజు బర్కుంబే, ప్రకాష్ చాలూరు కార్, దేవిదాస్, శ్రీకాంత్ సావన్ పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

'తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి'

బోథ్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): భారీ వర్షాల వల్ల పత్తితో పాటు మొక్కజొన్న, సోయాబీన్ పంటలు తడిసి పోయాయని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని మండల కేంద్రానికి చెందిన మండలకేంద్రంలోని రైతు సంఘం వారు శుక్రవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంట చేతికి వచ్చే సమయంలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల వల్ల పంటలకు తీవ్ర నష్టం సంభవించింది అన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి నిబంధనల పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేసేదిగా ఉందన్నారు. బోథ్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించి వారం రోజులు గడస్తున్నా కొనుగోలు మాత్రం చేపట్టడం లేదన్నారు.


మాట్లాడుతున్న రైతులు

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

నేరడిగొండ, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో తాగు నీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో శేఖర్ అన్నారు. తాగు నీటి సమస్యపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు ఆయన వివరించారు. మండలంలోని చించొలిలో తాగు నీరు సరఫరాలో విద్యుత్ సమస్య ఉన్నందున సంబంధిత అధికారులతో కలిసి గ్రామాన్ని శుక్రవారం సందర్శించి త్వరలోనే విద్యుత్ సమస్య పరిష్కరించి నీటి శుద్ధజల ప్లాంట్‌ను ప్రారంభిస్తామన్నారు. మిగితా గ్రామాల్లో ఇబ్బంది లేదని తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సతీష్, విద్యుత్ శాఖ ఏఈ నాగేంద్ర ప్రసాద్, ఎంపీవో శ్యామ్ సుందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.


చించోలిలో బోర్‌వెల్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీవో